విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 04 డిసెంబరు, 2025 | 4 పేజీలు

నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం

: సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: దిత్వా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకునే విధంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లారని రైతును అన్ని విధాల ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన మండల పరిధిలోని వెంకన్నపాలెం గ్రామ సమీపంలో మునిగిన వరి పొలాలను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నియోజకవర్గం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట మునిగిన కాలనీ వాసన ఆదుకునేందుకు, వారికి అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వ

2లో

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో వ్యవసాయంలో పండగ వాతావరణం నెలకొందని ఆమె పేర్కొన్నారు. బుధవారం ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన రైతన్నామీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కూటమి ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ విధానాలను రైతులకు వివరించారు. భారీ వర్షాల నేపథ్యం.. గ్రామానికి చేరుకున్న ప్రశాంతమ్మకు కూటమి నాయకులు, రైతులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉద్యాన పంటలు, ఆక్వా సాగును పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి సాగు వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆమె రైతులకు సూచించారు. డిమాండ్ ఉన్న పంటలను పండించాలని ఆమె రైతులను కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి సుపారిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు ఇప్పటికే రెండు విడతలు యూరియా పంపిణి చేశామని త్వరలో మరో విడత పంపిణీ చేస్తామన్నారు. రైతుల సాధక బాధలు ప్రత్యక్షంగా తెలుసుకోవడమే రైతన్నా.. మీకోసం కార్యక్రమ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతను

2

ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం మునిపిపాలిటీ గుండా వెళ్లే జాతీయ రహదారి -67పై(చుంచీలూరు నుంచి నెల్లూరు వరకు) లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్‌ల నిర్మాణం చేపట్టాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌ను ఢిల్లీలోని ఆయన ఛాంబర్‌లో కలుసుకుని ఇందుకు సంబంధించి వినతి అందజేశారు.బుచ్చిరెడ్డి పాలెం మునిసిపాలిటీ పరిధిలో ఎన్ హెచ్ -67 (చుంచీలూరు నుండి నెల్లూరు వరకు) సెక్షన్‌లో కి.మీ. 722.33 నుంచి కి.మీ 724.800 వరకు లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్‌ల నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.ప్రస్తుతం బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పరిధిలో ట్రాఫిక్ రద్దీ తీవ్రమైన సమస్యగా మారిందని, దీని కారణంగా తాత్కాలిక షెడ్‌లు మరియు నెట్టడం బండ్ల రూపంలో రోడ్డుపై ఆక్రమణలు పెరుగుతున్నా యన్నారు.వాహనాలను సక్రమంగా పార్కింగ్ చేయకపోవడం ,పాదచారులకు సురక్షితమైన, ప్రత్యేక ఫుట్‌పాత్ లేకపోవడం సమస్యగా మారిందని వివరించారు. దాంతో ప్రజలకు అసౌకర్యంగా ఉండటంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇటీవల రహదారి విస్తరణలో భాగంగా రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి-67పై లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్‌ల నిర్మాణ పనులను చేపట్టాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సంతోష్ కుమార్.తప్పకుండా వినతులను పరిశీలించి బుచ్చిలో ట్రాఫిక్ నియంత్రణకు లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు: మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్రంలోఅభివృద్ధి,సంక్షేమాన్ని సమ్మిళతం చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈనెలలో పెద్దఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పలు ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 3వ తేదీ నుంచి రైతన్నా..మీకోసం, ఈనెల 4న అన్ని నియోజకవర్గాల్లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభోత్సవం ఈనెల 5న మెగా పేటిఎం కార్యక్రమాలను

2లో

కొత్త ఇల్లు కట్టుకోవాలనునే వారికి గుడ్ న్యూస్

ప్రభుత్వం నుంచి రూ 2.50 లక్షలు... ఈ నెల 14 వరకే అవకాశం

విశాలాంధ్ర- పొదలకూరు: ఇల్లు కట్టుకోవాలనేది ప్రతీ ఒక్క సామాన్యుడి కల ఈ కలను నెరవేర్చుకునేందుకు కాయకష్టం చేసి డబ్బులు పోగు చేసుకుంటారు. సిమెంట్, ఇసుక ,ఇనుము లాంటి ధరలన్నీ అధికం కావడంతో ఇల్లు నిర్మించుకోవాలంటే లక్షలకు.. లక్షలకు వెచ్చించాలి అంత డబ్బు సామాన్య ప్రజల దగ్గర ఉండవు అందుకే ప్రభుత్వాలు సామాన్యుల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతుంది ఈ పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంత మొత్తంలో ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. అటువంటి పథకాల్లో ప్రధానమంత్రి అవాస్ యోజన కమిటీ ఈ పథకం కింద ఇల్లు ఎలా నిర్మించుకోవాలో చూద్దాం.

దరఖాస్తు ఎలా అంటే ...

తాజాగా ఎపి ప్రభుత్వం పీఎం అవాస్ యోజన, ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పొడిగించింది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ స్కీమ్ను అందిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ నెల 14 వ తేదీ వరకు ఈ పథకంలో లబ్ది పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంతకుముందు నవంబర్ 30 వరకు గడువు ఇవ్వగా ఎక్కువమంది అప్లై చేసుకునేందుకు గడువు పోడిగించారు. గ్రామ వార్డు సచివాలయానికి వెళ్లి అప్లికేషన్ పెట్టుకోవాలి, పిఎం ఆవాస్ యోజన pmayg nic in వైబ్ సైట్ ద్వారా కూడా అప్లై చేసుకునే అవకాశముంది. ఎపి లో 15,59 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని మన ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు కేవలం 3 లక్షల మంది మాత్రమే ఇళ్ళను మంజూరు చేయగా నాలుగేళ్ళలో మిగతా ఇళ్ళను మంజూరు చేయాలని చూస్తోంది.

సాయం ఎంత వస్తుంది...

ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు రూ 2,50 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు. ఇక స్థలం లేనివారికి మూడు సెంట్లు భూమితో పాటు ఆర్థిక సహాయం అందిస్తారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండటంతో పాటు సొంతిల్లు ఉండకూడదు.

5వేల ఎకరాల నారు మళ్ళు నీటి మునక

విశాలాంధ్ర- నెల్లూరు: ద్విత్వ తుఫాన్ కారణంగా నాలుగు రోజులకు కురుస్తున్న భారీ వర్షాలు వల్ల మండలంలో రైతులు పోసిన ఐదువేల ఎకరాల నార్మల్ నేత మునగడం జరిగిందని వ్యవసాయ అధికారి జ్యోత్స్నా రాణి తెలిపారు. బుధవారం మండలంలోని పొట్టెంపాడు, బ్రహ్మదేవుం, వల్లూరు, దమ్మాయిపాలెం, తాళ్లపూడి ముత్తుకూరు పంచాయతీలలో ఆమె నీటమురిగిన నారు ముళ్ళం పరిశీలించారు. అనంతరం మండలంలోని తాళ్లపూడి సచివాలయంలో జరిగిన రైతన్న నీకోసంలో భాగంగా జరిగిన వ్యవసాయ అనుబంధ రంగాల మండల స్థాయి అధికారులందరూ రాబోయే మూడు సీజన్ లకు సంబందించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగావ్యవసాయాధికారిణి జ్యోత్స్న రాణి రైతులతో చర్చించి రబీ సీజనుకు సంబందించి సుస్థిర సమగ్రమైన ప్రణాళికలను రూపొందించడం జరిగింది. తదుపరి పశు సంవర్ధక శాఖ అధికారిణి వాణి శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పశు వులకు అందించవలసిన టీకాలు గురించి తెలియజేయడం జరిగింది. తదుపరి మత్స్య శాఖ అధికారిణి పూజిత మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న రాయితీ పథకాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి దేవరాజ్, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసన్నకుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు దువ్వూరు కృష్ణయ్య,వి. శ్రీనివాసులురెడ్డి మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-లింగసముద్రం: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను మండల కేంద్రమైన లింగసముద్రంలోని భవిత కేంద్రంలో ఐఆర్టీలు సుప్రియ, శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా లింగసముద్రం ఎంఈఓలు కనపర్తి మాల్యాద్రి, ఎంవి శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు సుధాకర్ రావ పాల్గొన్నారు

భారీ వర్షాలతో స్కూలు పిల్లలకు ఇబ్బందులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: భారీ వర్షాలు సంభవించినప్పుడు వెంకటా చలం మండలం కురిచెర్లపాడు హజనవాడ స్కూలుకు వెళ్లాలంటే పిల్లలు ఇబ్బంది పడే అవకాశం ఉందని జనసేన సర్వేపల్లి నియోజక వర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కురిచేర్లపాడు స్కూలు లోకి నీళ్లు వచ్చాయని తెలియడంతో ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిచేర్లపాడు హరిజనవాడకి వర్షం వస్తే రాక పోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అదే విధంగా వర్షం వస్తే స్కూల్లోకి నీళ్లు వచ్చేసి పిల్లలు స్కూలుకు పోయే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గాన్ని కనీసం ఎస్సీ కాలనీలు, ఎస్టి కాలనీలో కనీస వసతులు కూడా ఏర్పాటు చేయకుండా ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి నేడు కూటమి ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు అని తెలిపారు .వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఇప్పుడైనా వచ్చి కాలనీలు చూసి సువ్వు దోచుకున్న దాంట్లో పది శాతం అయిన ఖర్చు చేయాలని ఆయన కోరారు. లి కూటమిలో భాగంగా త్వరితగతిన రోడ్డు నిర్మాణం, ఆ స్కూలు నిర్మాణం చేపిస్తామని హామీ ఇచ్చారు .అదే విధంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి కూడా వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి శివరాత్రి సందీప్ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ కుర్రపాటి పుల్లయ్య, షేక్ జమాల్ , దాసు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

చాయ్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ లో నూతనం ఏర్పాటుచేసిన చాయ్ బంక్ ను బుధవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పార్టీ నాయకులు పాల్గొన్నారు..

దివ్యాంగులుం శ్రద్ధగా చదువుకోవాలి: హెచ్‌ఎం

విశాలాంధ్ర-విడవలూరు: దివ్యాంగులు శ్రద్ధతో చదువుపై ముందుండాలని విడవలూరు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ పి రమేష్ అన్నారు బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వెలవలూరులోని భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పిడమనూరు హై స్కూల్ హెడ్మాస్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో మానవ విలువలు కాపాడటం శాంతి అభివృద్ధి సమానత్వాన్ని తీసుకురావడంలో విద్య ప్రాముఖ్యమైనదని ఆయన అన్నారు దివ్యాంగులందరికీ నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించాలని విద్యాంగులు, విద్యార్థులు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి విద్య లభించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్ ఎస్కే జాని పిడి ఉద్యమ భాస్కర్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులలో అంతర్గతంగా ఎన్నో దివ్యమైన శక్తులు దాగి ఉంటాయని,వాటిని వెలికి తీయడానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి,ఫిజియోథెరపీ వైద్యులు రఫీ,రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్,సహిత విద్య ఉపాధ్యాయులు రషీద్,విజయలక్ష్మి,సీ.ఆర్.ఎం.టీ ఉపాధ్యాయులు,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది,తల్లిదండ్రులు,దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : పాతతరం వ్యవసాయ విధానాలను పాటిస్తూనే, కొత్త టెక్నాలజీని ఫాలో అవుతూ వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందవచ్చని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు సూచించారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం వారికోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం రైతు సేవా కేంద్ర వద్ద జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ ఒకటిన్నర ఏడాదిరి కాలంలో రెండుసార్లు అమలు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 6వేలకు, రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేలు కలిపి రైతులు ఖాతాలో జమ చేసిందన్నారు. కొండముడుసుపాలెం గ్రామంలో 563 మంది రైతులకు 38.35 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని చెప్పారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ప్రతిసారి, రైతు కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని తెలిపారు. రైతుల కోసం ప్రత్యేక పథకాలు, సబ్సిడీ రుణాలు, ఆధునిక యంత్రాలు అందిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రాగులు, సజ్జలు, జొన్నలు లాంటి మిల్లెట్స్ వాడకం బాగా పెరిగింది అన్నారు. రైతుల కూడా మిల్లెట్స్ సాగుపై దృష్టి పెట్టాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని సూచించారు. అలాగే సంవత్సరాల తరబడి పొలంలో ఒకే పంటను వేయకుండా, పంట మార్పిడి పద్ధతిని పాటిస్తే బాగుంటుందన్నారు. అనంతరం అధికారులతో రైతులకు సరిపడా ఎరువులు ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిడిపి సుధాకర్ రాజు, ఏడిఏ చంద్రమౌళి, అగ్రికల్చర్ ఏడి కేవీ శేషారెడ్డి, కందుకూరు మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ రహీం, హార్టికల్చర్ ఏవో జ్యోతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ తుమ్మ కోటేశ్వరమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలా రంగారావు, పార్టీ నాయకులు పొడపాటి మహేష్ గౌంది నర్సింగరావు, మాదాల రవికుమార్, సోమినేని కొండలరావు గ్రామ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన సంక్షేమ కార్యకర్తలు

విశాలాంధ్ర-కందుకూరు : డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కందుకూరు సక్షమ్ దివ్యాంగ సేవాకేంద్రం తరపున సక్షమ్ కార్యకర్తలు , దివ్యాంగులు కందుకూరు సబ్ కలెక్టర్ ను కలిసారు. ఈ సందర్భంగా సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చన్నా వెంకట రామానుజనేయులు దేశ వ్యాప్తంగా సక్షమ్ దివ్యాంగులకు చేస్తున్న సేవలను వివరించారు. స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ సుబ్బారెడ్డి తో కలిసి సబ్ కలెక్టర్ కు గులాబీ పూలు బహూకరించారు. ఈ సందర్భంగా కందుకూరు సబ్ కలెక్టర్ దివ్యాంగులకు బిస్కెట్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ క్యాషియర్ జ్యోతి యాక్ట్-2016 ప్రతినిసబ్ కలెక్టర్ కి అందచేశారు.

గిరిజనులను పునరావాస కేంద్రానికి తరలింపు

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణం లోని శివాలయం వీధిలో చెరువు కట్ట క్రింద నివసిస్తున్న గిరిజనులను బుధవారం తెల్లవారు జామున పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది. దిత్వా తుఫాన్ కారణంగా పొదలకూరులో గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురవడంతో ఇక్కడి గిరిజనులు ఇళ్లు నీటి ప్రవాహంలో చిక్కుకొని ముంపునకు గురయ్యాయి. దీంతో టీడీపీ యువనేత ఆదాల మురళీ రెడ్డి ,వీఆర్వో మస్తాన్, అగ్నిమాపక సిబ్బంది సహకారంతో గిరిజనులను అక్కడి నుంచి సురక్షితంగా పునరావాస కేంద్రానికి తరలించి వారికి వసతి, భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.

నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి) పాటు తమ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా ముందుండి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు చేస్తారన్నారు. ఆయన వెంట మండల టిడిపి నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య,గాలి రామకృష్ణారెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, మధు నాయుడు సాయి వెంకట రమణ య్య, రాయపాటి కిరణ్, శివుడు రాజా, కలికి రమేష్ రెడ్డి, పచ్చిపాల శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు: మంత్రి ఆనం

(మొదటి పేజీ తరువాయి) పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.రైతులకుప్రభుత్వం తోడుగా ఉంటుందనే భరోసా కల్పించేందుకు రైతన్నా మీకోసం రైతులకు ఇటీవల అన్నదాత సుఖీభవ..పిఎం కిసాన్ నిధులను జమచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రైతాంగానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా వుంటుందని భరోసా కల్పించేందుకురైతన్నా ...మీకోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈనెల 3న రైతన్నా ...మీకోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి తూర్పు గోదావరి జిల్లాలో పాల్గొన్నారని చెప్పారు. ఈనెల 4న చిత్తూరుజిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభి స్తుండగా, వర్చువల్‌గా జరిగే కార్యక్రమాల్లో స్థానికంగా మంత్రులు, ఎమ్మెల్యే పాల్గొంటారని చెప్పారు. ఆత్మకూరులో డిడివో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను పాల్గొంటునట్లు మంత్రి వెల్లడించారు. నెల్లూరులో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యాలయాల ద్వారా గ్రామీణ వ్యవస్థ బలోపేతంతో పాటు గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం కానుందని ఆయన చెప్పారు.ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేటిఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) నిర్వహణకు రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీచేశారని, ఆ మేరకు జిల్లావ్యాప్తంగా మెగా పేటిఎం కార్యక్రమాన్నిపండుగవాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గం చేజర్లలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగే కార్యక్రమంలోతానుపాల్గొంటానని, ఆయా నియోజవర్గాల్లో ఎమ్మెల్యే,స్థానికప్రజాప్రతినిధులు పాల్గొం టారని మంత్రి చెప్పారు. తల్లిదండ్రు లకు, ఉపాధ్యాయుల మధ్య ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, విద్యార్థు ల ప్రతిభా పాఠవాలు మెరుగుపరిచేందుకు, పాఠశాలల అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రు లందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

(మొదటి పేజీ తరువాయి) ఇస్తున్నారని చెప్పారు. బుచ్చిరెడ్డిపాలంలో జాతీయ రహదారి విస్తరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్‌ను కలిశారని, 8 కోట్లతో రహదారి విస్తరణ జరగనుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీకి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఎవరికైన అన్నదాత సుఖీభవ అందకుంటే సచివాలయంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రఘునాథ రెడ్డి, అనురాధమ్మ, తహసీల్దారు మురళి, ఎంపీడీఓ నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చెంచుకిషోర్ యాదవ్, పి ఎల్ రావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు కాకటి వెంకటేశ్వర్లు రెడ్డి, ఇందుకూరుపేట సహకార సంఘ అధ్యక్షులు గండవరపు అమరనాథ్ రెడ్డి, సాగునీటి సంఘ అధ్యక్షులు దేవిరెడ్డి రవీంద్ర రెడ్డి, స్థానిక నాయకులు కుదురు రామకృష్ణారెడ్డి, బొల్లినేని రావినాయుడు, బొల్లినేని హరి నాయుడు, మల్లికార్జున నాయుడు లతో పాటు బిజెపి, జనసేన నాయకులు మరియు టిడిపి యూనిట్, క్లస్టర్ బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎన్‌సీసీ విద్యార్థులకు డ్రోన్ శిక్షణ శిబిరం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్రస్థాయి డ్రోన్ ట్రైనింగ్ క్యాంప్ దేశవ్యాప్తంగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ప్రారంభించిన మొదటి సమగ్ర డ్రోన్ శిక్షణ కార్యక్రమాలలో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ శిబిరం నెల్లూరులో నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ లో బుధవారం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సీసీ ఆధ్వర్యంలో గుంటూరు గ్రూప్‌కు చెందిన క్యాంప్ కమాండెంట్ డ్రోన్ ఇన్‌స్ట్రక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే ప్రారంభించారు. ఆంధ్ర%-%తెలంగాణ డైరెక్టరేట్‌కు చెందిన తొమ్మిది గ్రూప్ హెడ్‌క్వార్టర్స్‌ల నుండి వచ్చిన 200 మంది ఎన్సీసీ క్యాడెట్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదాంగవే, జాతీయ భద్రత, విపత్తు నిర్వహణ, సముద్ర కార్యకలాపాలు, పర్యవేక్షణ, పర్యావరణ పరిశీలన మరియు కమ్యూనికేషన్ రంగాలలో డ్రోన్ సాంకేతికత ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై యువతకు శిక్షణను పెంపొందించేందుకు ప్రాక్టికల్ చర్యలుతీసుకుంటోందని ఆయన తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 12 వరకు జరిగే ఈ 12 రోజుల శిబిరంలో యూఏ వి సూత్రాలు, డ్రోన్ అసెంబ్లీ కాలిబ్రేషన్, సిమ్యులేటర్ ఆధారిత ఫ్లైట్ ట్రైనింగ్ పర్యవేక్షణలో బహిరంగ ఫ్లైయింగ్ సెషన్లు వంటి పలు శిక్షణ మాడ్యూల్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ శిక్షణతో క్యాడెట్లలో సాంకేతిక నైపుణ్యం, ఆచరణాత్మక క్రమశిక్షణ, ఆపరేషనల్ ప్రవర్తన అభివృద్ధి చెందేలా రూపకల్పన చేయబడింది. శిక్షణతో పాటు క్యాడెట్ల కోసం తత్వ పరీక్షలు, అసెంబ్లీ మరియు వైవా పరీక్షలు, ఫ్లైయింగ్ నైపుణ్య పరీక్షలు, ఇన్నోవేషన్ ప్రదర్శనలు, ప్రెజెంటేషన్ పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఇవి నాయకత్వం, జట్టు భావన, సృజనాత్మక సమస్య పరిష్కార సామర్థ్యాల ను ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తాయి. ఆంధ్ర-తెలంగాణ డైరెక్టరేట్‌కు ఈ శిబిరం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని, క్యాంప్ కమాండెంట్ పేర్కొన్నారు. "ఈ ట్రైనింగ్ ఎన్సీసీ క్యాడెట్లలో సాంకేతిక అవగాహన, నమ్మకం సన్నద్ధతను గణనీయంగా పెంచు తుంది. భవిష్యత్‌లో దేశ సేవలో సాంకేతిక రంగాల్లో వారు మరింత సమర్థవంతంగా పనిచేయగలిగి ఉంటారు" అని ఆయన వ్యాఖ్యానిం చారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం సేఫ్టీ ప్రోటోకాల్స్, శిక్షణ పద్ధతి రోజు వారీ షెడ్యూల్‌పై సమగ్ర వివరణ ఇచ్చారు. మూడో రోజు నుండి సిమ్యులేటర్ అసెంబ్లీ శిక్షణ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పర్యవేక్షణలో దశల వారీగా ఫ్లైయింగ్ సెషన్లు నిర్వహించబ డతాయని గణేష్ గొదంగవే అన్నారు. ఈ కార్యక్రమంలోఎన్సి సి కేడెట్లు, తదితరులు పాల్గొన్నారు

రైతన్నా మీకోసం కార్యక్రమం

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలంలోని డేగ పూడి గ్రామంలో పొదలకూరు సహాయ వ్యవసాయ సంచాల కులు కె. శివ నాయక్ , మండల వ్యవసాయ అధికారి వి.ప్రత్యూ లు రైతన్నా మీకోసం కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ ప్రభుత్వము నవంబర్ నెల 19 వ తేదీన విడుదల చేసిన అన్నదాత సుఖీభవ మరియు ప్రధాన మంత్రి కిసాన్ లబ్ది పొందిన రైతు కుటుంబాలను కలవడం జరిగింది. అదేవిధంగా రైతన్నా మీకోసం కార్యక్రమమునకు గాను ప్రతి రైతు సేవ కేంద్రము పరిధిలో గత వారం రోజుల నుండి సేకరించిన రైతుల వివరాలు తెలియజేసి, ఇంకా అన్నదాత సుఖీభవ మరియు ప్రధానమంత్రి కిసాన్ నగదు జమకాని రైతుల వివరాలు సేకరించి అర్హులైన రైతుల వివరాలు మరల అప్లోడ్ చేసి పై స్థాయికి పంపుట జరుగుచున్నది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నీటి సంఘం అధ్యక్షుడు భాస్కర్ నాయుడు ,మల్లికార్జున నాయుడు మండల పశు వైద్య అధికారి, ఉద్యానవన అధికారి, పొదలకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సురేఖ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర- ముత్తుకూరు: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తుకూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య స్కూలు అసిస్టెంట్ దేవాండ్ల ప్రవంతి మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో అనేక రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అంతేకాకుండా దివ్యాంగులు అనేక సవాళ్లను అధిగమిస్తూ అందరికీ స్ఫూర్తినిస్తున్నారన్నారు. దివ్యాంగులకు అందరూ తమ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తాతాచార్యులు, దివ్యాంగ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వీఆర్వో శీనయ్య మృతి

విశాలాంధ్ర - పొదలకూరు: అనారోగ్యంతో గూడూరు ఆసుపత్రిలోవీఆర్వో శీనయ్య చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పొదలకూరు వినాయక మాన్యం కి చెందిన మర్రి శీనయ్య వీఆర్‌ఓగా తిరుపతి జిల్లా గూడూరులో విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన గతంలో పొదలకూరు తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఏగా పనిచేశారు.ఆయన మృతితో వినాయక మాన్యంలో విషాధచాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు అధికారులు, నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీతారామి రెడ్డి ఉత్తర క్రియలలో పాల్గొన్న నాయకులు

విశాలాంధ్ర,-బుచ్చిరెడ్డిపాలెం: వైసీపీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డిపాలెం రూరల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ మేనకూరు సీతారామరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నేడు బుచ్చిరెడ్డిపాలెంలోని వారి స్వగృహానికి వెళ్లి సీతారామి రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి వారి ఉత్తరక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాజీ శాసనసభ్యులు వైసీపీ రాష్ట్ర సిఇసి సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. వీరితోపాటు ఈ కార్యక్రమంలో మోర్ల భరత్ కుమార్,వైసీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ కన్వీనర్లు, కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శనివారం మండల సర్వసభ్య సమావేశం: ఎంపీడీఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలో ఈ నెల 6వతేదీ శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు మండల ప్రజాపరిషత్ సమావేశమందిరంలో మండలసర్వసభ్య సమావేశం ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ వై. శంకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వతేదీన జరుగు ఈ సమావేశానికి జెడ్పిటీసీ ఇంటూరి భారతి హాజరు కానున్నారని తెలిపారు. అలాగే మండలంలోని అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.అదేవిధంగా మండలఅధికారులు పూర్తి సామాచారం తో హాజరు కావాలని ఈ సందర్భంగా ఎంపీడీఓ వై. శంకరరావు తెలియజేశారు.

గిరిజనులకు అన్నదానం

విశాలాంధ్ర -ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవం గ్రామం సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న గిరిజన కాలనిలో గిరిజనులు భారీ వర్షాల కారణంగా పస్తులతో ఉండడంతో వారికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేసినట్టు టిడిపి తిరుపతి పార్లమెంట్ గౌరవాధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు ఆలూరు విష్ణు వర్ధన్ రావు, బొబ్బేపల్లి అంకయ్య ,యూనిట్ ఇంచార్జీ పిన్నపరెడ్డి దయాకరెడ్డి , రెవిన్యూ అధికారి నారాయణ ,దాసరి శీనయ్య,మండల కమిటి సెక్రటరీ పసుపు లేటి లక్ష్మీ ప్రసాద్,మండల తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మేకల శివ కుమార్ ,గ్రామ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భరద్వాజ మధుసూదనరావు, బూత్ కమిటి అధ్యక్షుడు బద్రి, మరుబోయిన వెంకట రమణయ్య,తెలుగు దేశం పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

కుల్లూరులో రైతన్న మీకోసం ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర- కలువాయి : రైతన్న మీకోసం ముగింపుకార్యక్రమం బుధవారం కుల్లూరు రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిని కళారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలు ప్రతి ఒక్క రైతు సమస్యను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేలా ఇంటింటికి వెళ్లి రైతన్న మీకోసం కార్యక్రమం నవంబర్ 24 నుంచి నిర్వహించి నేటికీ కార్యక్రమం పూర్తవడంతో రైతుల సమస్యలు పట్ల వారు తెలిపిన ప్రకారం వారికి సకాలంలో అందుబాటులో ఉంటూ సమస్యను పరిష్కరించేలా చూస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జగదల్ నాయుడు ,అగ్రికల్చర్ ఏ ఈ ఓ నాగేంద్ర,యశోద, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

యర్రయ్యకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నివాళులు

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని చౌటపుత్తేడు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు పులి శీనయ్య తండ్రి పులి యర్రయ్య పెద్దకర్మ కార్యక్ర మం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి పాల్గొని యర్రయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జలదంకి శ్రీహరి నాయుడు, సుధాకర్ నాయుడు, బొలిగర్ల వెంకట రత్నం, పాపన మల్లిఖార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు ఆహార పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: గిరిజనకు ఆహారం పంపిణీ అదాని కృష్ణపట్నం పోర్టు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుఫాను కారణంగా ముత్తుకూరు మండలంలోని చలివేంద్ర గిరిజన కాలనీ ఎస్ టి కాలనీ, అలాగే కృష్ణపట్నం గిరిజన కాలనీలో సుమారు 600 మందికి బుధవారం ఆహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ ఆదేశాల మేరకు తుఫాను కారణంగా గిరిజనులకు ఆహార అందించడం జరిగింది అదానికృష్ణపట్నం పోర్టు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహారాన్ని అందించడం తో పలువురు హర్ష వ్యక్తం చేశారు.

మునగాకుతో పౌష్టికాహార లోపాన్ని అధిగమించవచ్చు

విశాలాంధ్ర - దగదర్తి : మునగాకును భుజించడం ద్వారా పౌష్టికాహార లోపాన్ని అధిగమించి ఆరోగ్యముగా జీవిస్తారని ప్రముఖ సామాజిక వేత్త యం.మాలకొండా రెడ్డి తెలిపారు. బుధ వారం మాలకొండారెడ్డి మాట్లాడుతూ మునగాకును ఆహారములో అధికముగా తీసుకోవడం ద్వారా మధుమేహం, కీళ్ల నొప్పులు గుండె ఆరోగ్యము, రక్త పోటు, కాలెయం దెబ్బ తినడం, కడుపు పుతాలు, కేన్సర్, అతిసారం వంటి రోగాలను నియంత్రించవచ్చు అని తెలిపారు. మునగాకులో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయన్నారు. పేద ప్రజలు, కష్ట జీవులు ఈ ఔషధ గుణాలు కలిగిన మునగాకును ఆహారంలో అధికముగా తీసుకోవడం ద్వారా పౌష్టిక ఆహార లోపాన్ని అధిగమించ వచ్చని తెలిపారు.

గృహాల మంజూరు దరఖాస్తు గడువు పెంపు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని అన్ని గ్రామాలలోని అర్హత కలిగిన ప్రజలు నూతన గృహ నిర్మాణానికి దరఖాస్తులు చేసుకోవాలని హౌసింగ్ ఏఈ అక్మల్ బుధవారం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గృహాలు మంజూరుకు ఈనెల 14వ తేదీ వరకు గడువు పెంపు అయినట్లు కొత్త ఇంటికి దరఖాస్తు చేసుకున్న వారికి నెల రోజుల్లో మంజూరు అవుతుందని. ఆవాస్ ప్లస్ యాప్ లో నమోదు చేసుకోవాల్సిందిగా, దీనికి సంబంధించి ప్రతి గ్రామానికి ఒక అధికారిని నియమించినట్లు, మొదలైన వివరాలకు దగ్గరలోని సచివాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర-నెల్లూరు: జలదంకి రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెరువులకు కాలువలకు సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి, కాలువలకు మరమ్మతులు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. జలదంకి కొండాపురం కలిగిరి మండలాలకు నీరు వస్తాయని, మిగిలిన ఐదు మండలాలు వర్షాభావంతోనే పంటలు పండుతాయి అన్నారు. గండిపాలెం రిజర్వాయర్‌ను కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పట్టించుకోక పోవడంతో ఆ భారం ప్రస్తుత కూటమి ప్రభుత్వం పైనే పడిందన్నారు. రైతులకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, తాసిల్దార్ సీతామహాలక్ష్మి, వింజమూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శేషగిరి, వ్యవసాయ అధికారిని శ్రీవాణి, నాయకులు జనార్ధన్ రెడ్డి, మాల్యాద్రి రెడ్డి, మధుమోహన్ రెడ్డి, ఏగూరి రఘు, జాజుల శివరామయ్య,మదన్, సొసైటీ అధ్యక్షులు కరియావుల అప్పలనాయుడు, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి, చల్ల హనుమారెడ్డి,రైతులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర ముత్తుకూరు సర్వేపల్లి నియోజకవర్గం అధికంగా సి ఎస్ ఆర్ నిధులను ఖర్చుచేసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వానికి తోడ్పాటు అందిస్తున్న సెయిల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ యాజమాన్యం పైనాపురం గ్రామంలోని గిరిజనులకు, భారీ వర్షాలకు ఇబ్బందులు పడ్డ ప్రతి ఒక్కరికి ఆహార పొట్లాలను సరఫరా చేసినట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయతీ పరిధిలోని చిన్న సంగం దిత్వా తుఫాన్ కేంద్రంలో తుఫాను బాధిత కుటుంబాలకు తాసిల్దార్ స్వప్న వినతి మేరకు ఎస్.ఈ. ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారు సిఎస్ఆర్‌లో భాగంగా ఉచిత ఆహార సరఫరా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంపనీ సి ఎస్ ఆర్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు వీఆర్వో, పంచాయత్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్గో హ్యాండ్లింగ్‌లో రికార్డు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అదాని కృష్ణపట్నం ఓడరేవులోని యాంత్రిక బెర్త్ లో ఒకే ఒక్క రోజులో 132800 మెట్రిక్ టన్నుల అత్యధిక పరిమాణాన్ని నిర్వహించడం జరిగింది. గతంలో గరిష్టంగా 2025 ఏప్రిల్ 20న 131966 మెట్రిక్ టన్నులు నిర్వాహించడమైనది.అంతకంటే నేడు ఎక్కువ కార్గో హ్యాండిల్ చేయడంతో పోర్ట్ సరి కొత్త రికార్డును నెలకొల్పింది. ఏకెపిఎల్ సిఇఒ జగదీష్ పటేల్ ఆ యొక్క బృందాన్ని అభినందిస్తూ ఆయన మాట్లాడుతూ ఈ మైలురాయిని సాధించడంలో యాంత్రిక బెర్తు నిజంగా సహాయపడ్డాయని అన్నారు. "యాంత్రిక వ్యవస్థలు జట్టు కృషి ఉద్గారాలను తగ్గించడంతో కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచాయి" అన్నారు. అలాగే అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ నవంబర్ 2025 లో అత్యధిక నెలవారీ ఎరువుల సరుకును 0.43 ఎంఎంటీలను విజయవంతంగా నిర్వహించిందని, గతంలో డిసెంబర్ 2023లో 0.36 ఎంఎంటీల కంటే నేడు అధిగమించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు ఏ.వి సుధాకర్ ఎంపిక

విశాలాంధ్ర-చిట్రగుంట : సామాన్య ప్రజలకు శాస్త్ర విజ్ఞానాన్ని దగ్గర చేర్చే ఉద్దేశంతో భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ,భారతీయ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ, సి ఎస్ఐఆర్ సంయుక్తంగా ఈనెల 6 తేదీ నుండి 9వ తేదీ వరకు చండీగఢ్లో ప్రతిష్ఠాత్మక ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ జరగనుంది. ప్రముఖ శాస్త్రవేత్తలు, నోబెల్ శాస్త్రవేత్తలు పాల్గొనే ఈ కార్యక్రమానికి బోగోలు మండలం చెన్నారాయుని పాలెం ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు ఏ.వి .సుధాకర్ మూడు విభాగాలలో ఎంపికైనారు. ఎడ్యుకేటర్స్ మరియు టీచర్స్‌కి ప్రత్యేకంగా నిర్వహించే గురుకుల వర్క్‌షాప్‌లో పాల్గొని విజ్ఞాన శాస్త్ర బోధనలో నూతన పోకడలపై చర్చించే గొప్ప అవకాశం సుధాకర్‌కు లభించింది. సుధాకర్ సైన్స్ ఫెస్టివల్ ఎంపికైనట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు పంపిన ఇన్విటేషన్ లెటర్ ను జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందుకున్నారు.. ఈ సందర్భంగా జెసిసుధాకర్, పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆర్ బాలాజీ రావు, కావలి డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హరి ప్రసాద్ , బోగోలు మండల విద్యాశాఖ అధికారి నర్సింహారావు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి జి సుధీర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు సుధాకర్ ని అభినందించారు.

విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు డివిజన్ ను అశాస్త్రీయంగా, ప్రజాభీష్టానికి తిలోదకాలిస్తూ, నాటి వైకాపా ప్రభుత్వం నెల్లూరు జిల్లాలోనికి నిలువునా నెట్టివేసిందని, అప్పట్నుంచి ప్రజలు ఎన్నో వేదనలు, శోదనలు భరిస్తూ వచ్చారని, తాను గెలిచిన వెంటనే కందుకూరును ప్రకాశంలోకి యధావిధిగా కలుపుతామని మాట ఇవ్వడం జరిగిందని ,ఆ మాటకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే ఇంటూరి అన్నారు. బుధవారం సాయంత్రం విజయోత్సవ మహా ర్యాలీ కందుకూరు ప్రధాన వీధుల్లో విద్యార్థులు, ప్రజాసంఘాల, కూటమి నాయకులు, అన్ని వర్గాల ప్రజలు భారీ ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానకు ఎమ్మెల్యే ఇంటూరి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అందరి సహకారంతోనే నేడు కందుకూరు ప్రకాశం జిల్లాలో కలిసే ప్రయత్నం సాకారమైందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. ఒంగోలు మహానాడులో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కూడా తనకు మాటిచ్చారని గుర్తు చేశారు. కందుకూరు నెల్లూరు జిల్లాలో కలవడం వల్ల అధికారులు హెడ్ క్వార్టర్ కి వెళ్లడానికి అనేక వ్యయ ప్రయాస ములకు ఓర్చవలసి వచ్చిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. జనవరి 1 నుండి ఈ ఇబ్బందులు ఉండవని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం కోసం పోరాటం చేసిన కందుకూరులోని అన్ని వర్గాల ప్రజలకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు ఉపాధి కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విజయోత్సవ మహా ర్యాలీలో పాల్గొన్న అశేష ప్రజానీకానికి కూడా ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు ,మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి ,నాయకులు బెజవాడ ప్రసాద్, చల్ల శ్రీను, చిలకపాటి మధు, సిహెచ్ కొండయ్య, శ్యామ్ తోటాటు, కూటమి నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పలు విద్యాసంస్థల విద్యార్థులు మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ

గిరిజనుల ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మేయర్ ప్రవంతి జయ వర్ధన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, జోరు వానను సైతం లెక్కచేయకుండా గిరిజన యానాది సమాజం ఈరోజు భారీ స్థాయిలో అంబేద్కర్ స్టాచ్యూ వద్ద మానవహారంతో గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు, నిరసన తెలియ జేశారు. సమావేశంలో గిరిజన యానాది నాయకులు పేర్కొన్న ముఖ్యాంశాలు గిరిజన యానాది సమాజం మేయర్ ప్రవంతిజయవర్ధన్‌కి సంపూర్ణ మద్దతు పలికింది, నగరాభివృద్ధిలో ఆమె చూపిన పారదర్శకత, నాయకత్వాన్ని విస్మరించి చేస్తున్న అవిశ్వాస తీర్మానం పూర్తిగా రాజకీయ కుట్రేనని ,ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయే ఇటువంటి చర్యలు ఎట్టి పరిస్థితులలోనూ సహించబోవని, స్పష్టం చేశారు."అవిశ్వాస తీర్మానం వెంటనే ఉపసంహరించాలి. ప్రజల్ని, వారి అభిమతాన్ని మించిన రాజకీయాలను మేము అంగీకరించము"అని స్పష్టం చేశారు. గిరిజన ప్రజా సంఘాల నాయకులు వేముల లక్ష్మి మాట్లాడుతూ"మా యానాది గిరిజన మహిళా నాయకురాలిపైనే ఈ కుట్ర ఎందుకు ఇంకా సంవత్సరకాలం పదవి మిగిలి ఉండగానే తొలగించాలన్న ఆవేశం ఎవరిది మాజాతిని ఎవరూ చిన్నచూపు చూడలేరుమా పౌరుషాన్ని ఎవరూ తొక్కలేరు.ఎన్నో కులాలు ఉన్నా వారికి ఇబ్బంది లేకుండా,ఒక్క మా యానాది మేయర్‌పైనే దాడి చేయడం ప్రజాస్వామ్య నైతికతకు విరుద్ధం.మా గిరిజనులపై అన్యాయం ఇక సహించము అని ఆమె అన్నారు. యానాది యూత్ రాష్ట్ర పేరడైజేషన్ అధ్యక్షులుకుమ్మరగిరి వెంకట ప్రసాద్ మాట్లాడుతూమా యానాది జాతిపై అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం చిన్నచూపు చూపుతోంది. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన పదవిని టిడిపి తీసేసింది. ఇప్పుడు 40 ఏళ్ల తర్వాత వైఎస్సార్ ప్రభుత్వం ఇచ్చిన పదవినికూడామళ్లీ గద్దె దింపాలనడం మా జాతిపై ప్రత్యక్ష దాడి. రాష్ట్ర వ్యాప్తంగా వైస్సార్సీపీ గుర్తుపై గెలిచిన మేయర్లలోఒక్క యానాది మహిళా నాయకురాలు ప్రవంతినే ఎందుకు లక్ష్యం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో యానాదుల ఓటు కోసం వచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మమ్మల్ని పక్కన పెట్టే పాలనను మేము అంగీకరించం చ ఈ సందర్భంగా వారుఈ సందర్భంగా వారు మేయర్ ప్రవంతి జయవర్ధన్ పైఅవిశ్వాస తీర్మానాన్ని తక్షణమే ఉపసంహరించాలి యానాది గిరిజనులపై జరుగుతున్న వివక్షను ప్రభుత్వం వెంటనే ఆపాలి అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు బివిఎల్ శేఖర్,చౌటూరి రమేష్, పండిటి సుబ్బయ్య, సుధీర్, కొమరగిరి ప్రసాద్ యువజన సంఘాలు మహిళా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఏస్తెటిక్ సర్జరీలో విప్లవాత్మక మార్పులు

-మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ ఏ.వి.రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :21వ శతాబ్దం ప్రారంభం నుండి ప్లాస్టిక్ సర్జరీ రంగంలో మహత్తరమైన పురోగతి చోటుచేసుకుంది. జన్యు పరమైన లోపాలు, శరీర అభివృద్ధిలో ఏర్పడే అసమానతలు, వయస్సు పెరుగుదలతో వచ్చే మార్పులను సరి చెయ్యడంలో ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ కీలక పాత్ర పోషిస్తోంది. నేటిసమాజం ప్లాస్టిక్ సర్జరీని కేవలం "అందాల శస్త్రచికిత్స"గా భావించినా, ఇది రూపం, ఆకృతి, విశ్వాసాన్ని పునరుద్ధరించే వైద్యశాఖగా నిరూపించుకుంది. సిలికాన్, టైటానియం, పాలిథిలీన్ వంటి పదార్థాలతో తయారైన అల్లోప్లాస్టిక్ ఇంప్లాంట్లు ముఖ నిర్మాణం సరిచేయడంలో, మొహం %-%దవడ ఎముకలను సరిచేయడంలో, ముక్కు ఆకృతిలో మార్పులు చేయడంలో, అలాగే ఛాతీ ఆకృతిని మెరుగుపరచడంలో విస్తృతంగాఉపయోగిస్తున్నారు.కాన్సర్ కారణంగా మాస్టెక్టమీ చేసిన మహిళల్లో ఛాతీ పునర్నిర్మాణానికి కూడా బ్రెస్ట్ ఇంప్లాంట్లు కీలకంగా మారాయి.సాధారణ చికిత్సలైన ఫిల్లర్స్ బోటాక్స్ వంటి ప్రక్రియలు అవుట్‌పేషెంట్‌గా చేయవచ్చు. కానీ మరింత క్లిష్టమైన శస్త్రచికిత్సలకు డే-కేర్ లేదా స్వల్పకాలిక ఆసుపత్రి బస అవసరం అవుతుంది. రైనోప్లాస్టీ (ముక్కు సరిచేయడం), ఫేస్‌లిఫ్ట్, కను బొమ్మలు,కనురెప్పల శస్త్రచికిత్స, దవడ/గడ్డం సరిచేయడం, లైపో లైపోసక్షన్‌బీ అబ్డోమినోప్లాస్టీ (టమ్మీ టక్) వంటి శస్త్రచికిత్సలు ఆకృతిని మెరుగుపరచడంలో, వయస్సు ప్రభావాన్ని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. ఇవి ఎక్కువకాలం నిలిచే ఫలితాలు ఇస్తాయి,అయితే జీవనశైలి వయస్సుఆధారంగా మార్పులు చోటుచేసుకోవచ్చు. పురుషుల్లో కనిపించే గైనెకోమాస్టియా (స్త్రీ తరహా ఛాతీ పెరుగుదల)సమస్యకు యువకులు, మానసిక ఒత్తిడి కారణంగా అధికంగా శస్త్రచికిత్సకు మొగ్గు చూపుతుంటారు. ముఖ్యంగా,ఈ శస్త్ర చికిత్సలన్నీ కనబడని మచ్చలతో (హిడెన్ స్కార్) చేయగలగడం వల్ల చాలా మంది రహస్యంగా ఈ చికిత్సలను పొందడానికి ఆసక్తిచూపుతున్నారు.ముఖ్యంగా, ఈ ఆధునిక ప్లాస్టిక్ ఏస్తెటిక్ శస్త్రచికిత్సలు ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితం అయితే ఇప్పుడు జిల్లా స్థాయి కేంద్రాల్లో కూడా అత్యున్నత నాణ్యతతో,తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యంతో అందుబాటులో ఉన్నాయి.దీంతో పట్టణ, ఉపనగర,గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యుత్తమ వైద్యాన్ని పొందగలుగుతున్నారు అని డాక్టర్. ఏ వి రెడ్డి తెలిపారు.

గంజాయి నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర-కావలి: పలు కేసులలో కావలి పట్టణానికి చెందిన నిందుతుడు దేవరకొండ సుధీర్ అనే పాత నేరస్తుడిని కావలిలో కావలి టూ టవున్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కావలి డిఎస్పి పి.శ్రీధర్ మాట్లాడారు. ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు కావలి డిఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో కావలి టూ టౌన్ సిఐ గిరిబాబు వారి సిబ్బందితో దేవరకొండ సుధీర్‌పై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో దేవరకొండ సుధీర్ వద్ద నుంచి 6 లక్షల 24 వేల రూపాయలు విలువ చేసే గంజాయి,వెండి , బంగారు రంగు కలిగిన రోల్డ్ గోల్డ్ బంగారు, హార్డ్ డిస్కులు ,బేడిలు, క్యాష్ కౌంటింగ్ మిషన్ , కాళీ బ్రీఫ్ కేసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇతను మీద గతంలో 40కేసులు ఉన్నట్లు ఒక్క కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 28 కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇతను ఒరిస్సా ఆంధ్ర సరిహద్దులలో గంజాయి తక్కువ రేటుకి కొనుగోలు చేసి అమ్ముతున్నన్నారు. ఈ కార్యక్రమంలో కావలి టు టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.